www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 13 అక్టోబర్ 2025

5

చిత్తూరు

జీడీరేవుల వంకపై

శాశ్వత వంతెన కలేనా.?

ప్రస్తుతం వంకపై మట్టి రోడ్డు దృశ్యం

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల నుండి నంజంపేట వెళ్లే మార్గమధ్యంలో జీడిరేవుల వంకపై శాశ్వతంగా వంతెన నిర్మించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. 2022వ సంవత్సరం జూన్ మాసంలో కురిసిన భారీ వర్షాలకు వంకపై బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెన నీటి ఉధృతికి కొట్టుకుపోయింది. అప్పట్లో కొద్ది రోజులపాటు రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో నంజంపే, ఆవులపల్లి, పెద్ద ఉప్పరపల్లి, అన్నెమ్మగారిపల్లి, 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీలకు రాకపోకలు నిలిచిపోయాయి. నీటి ఉధృతి తగ్గగానే పంచాయతీ వారు తాత్కాలిక ఇనుపదారి ఏర్పాటు చేసి కేవలం మనుషులు మాత్రమే వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆ తర్వాత పెద్దపెద్ద పైపులు తోలి వాటిపై ఇసుక మూటలు మట్టి వేసి వాహనాలు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. కానీ భారీ వర్షాలు కురిసి జీడి రేవుల వంక ఉధృతంగా ప్రవహించినప్పుడు తాత్కాలిక మట్టి రోడ్డు కోతకు గురవుతూ ఉంది. బాగా వెడల్పుగా ఉన్న మట్టి రోడ్డు కోతకు గురైన ప్రతిసారి కుచించుకుపోతూ ప్రస్తుతం కేవలం బస్సు పోయేంత వెడల్పు మాత్రమే మారింది, మట్టి రోడ్డు గుంతలమయమై రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. అప్పటినుండి ఎప్పుడు వర్షం కురిసినా మట్టిరోడ్డు ఎప్పుడు కొట్టుకుపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. అన్ని సమస్యలకు శాశ్వత బ్రిడ్జి నిర్మించడమే పరిష్కారమని వెంటనే శాశ్వత వంతెన నిర్మించాలని ఈ ప్రాంతప్రజలు కోరుతున్నారు.

జూన్ 19వ తేదీ 2022 నాటి దృశ్యం

స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు

రాజకీయ గ్రహణం

- అన్ని అర్హతలు ఉన్నా..
- రాష్ట్రస్థాయి అవార్డు పుంగనూరుకు దక్కకపోవడం..?

ప్రజాశక్తి- పుంగనూరు

స్వచ్ఛ సర్వేక్షన్ కింద మున్సిపాలిటీకి ఇచ్చే వార్షిక ర్యాంకింగుల్లో మొదటి స్థానంలో గుర్తింపు వచ్చిన రాజకీయ గ్రహణంతో పుంగనూరు మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి అవార్డులు అందుకోలేకపోయారు. ర్యాంకింగ్ తక్కువ వచ్చిన అధికార పార్టీ సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రిగా ఉండడంతో ఆ మున్సిపాలిటీకి చంద్రబాబు చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును అందుకోవడం జరిగింది. స్వచ్ఛ సర్వేక్షన్‌ల ప్రాథమిక లక్ష్యం పెద్దఎత్తున పౌరుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, పట్టణాలలో నివాసయోగ్యమైన ప్రదేశాలుగా మార్చడానికి కలిసి పనిచేయడం ప్రాముఖ్యత గురించి సమాజంలోని అన్ని వర్గాలలో అవగాహన కల్పించడం. స్వచ్ఛ సర్వేక్షన్ ఎంపికలు రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్, మున్సిపాలిటీలలో 12 సర్వేలు నిర్వహించి ర్యాంకింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. రాష్ట్రంలోని గుడివాడ, నెల్లూరు, విజయనగరం, పుంగనూరు మున్సిపాలిటీలకు ఏడవ ర్యాంకింగ్ వచ్చింది. అంతేకాకుండా పుంగనూరు మున్సిపాలిటీ జిల్లాలోని ప్రథమస్థానం ర్యాంకింగ్ సాధించింది. వీటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అవార్డులకు ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఎంపికలు అధికార పార్టీ ఎమ్మెల్యేగా వున్నా పలమనేరు నియోజకవర్గానికి రాష్ట్రస్థాయి అవార్డుకి ఎంపిక చేయడంపై పట్టణంలో ప్రధాన చర్చ నడుస్తుంది. ర్యాంకింగ్ తక్కువ ఉన్న

రాష్ట్రస్థాయి అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారంటూ పలు విమర్శలు వినిపిస్తున్నాయి. వైసీపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహించే పుంగనూరుపై కూటమి ప్రభుత్వం వివక్ష చూపుతున్నది అనడానికి ఇది ఒక నిదర్శనం.

పారిశుద్ధ్య కార్మికులు ఒకింత నిర్లిప్తత..

ఉషోదయంతో ఉల్లాసపరచడానికి పారిశుద్ధ్య కార్మికులు వేకువజామునే చీపుర్లతో చెత్తని చిత్తుచేసి శుభ్రం చేస్తారు. ఇక రాత్రంతా మూర్చపోయిన రహదారుల్ని వైద్యుల్ల స్వస్థపరుస్తారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో విధి నిర్వహణ కన్నా మరింత ఎక్కువ కష్టపడినా అవార్డు రాకపోవడం పారిశుద్ధ్య కార్మికుల్లో ఒకింత నిర్లప్తత ఉంది అని చెప్పవచ్చు.

పుంగనూరు మున్సిపల్ ఆఫీసు ఆవరణంలో పచ్చదనం, పరిశుభ్రం

నేడు కలెక్టరేట్‌లో

పిజిఆర్ఎస్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఈనెల 13వ తేదీన సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో13వ తేదీ సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జిఓ వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో కూడా వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే నమోదైన అర్జీల గురించి వాటి స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు పోలీస్ గ్రీవెన్స్ సెల్

చిత్తూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్' (ప్రజల ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం) 13వ తేదీ సోమవారం ఉదయం 10.30గంటలకు పాత డిపీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారులకు నేరుగా తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

నగర పాలక సంస్థలో

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 6వ తేదీ సోమవారం ఉదయం 10.30గంటలకు నగర పాలక సంస్థలో నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ నరసింహప్రసాద్ కోరారు.

కుప్పంలో నేడు పిజిఆర్ఎస్

కుప్పం: కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం 13వ తేదీ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు కడ పీడీ వికాస్ మర్మత్ తెలిపారు. కుప్పం నియోజకవర్గ ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంటలోపు అర్జీల రూపంలో తెలియజేయాలని ఆయన ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గోతులమయంగా రోడ్లు

- ఇబ్బందులుపడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - సోమల: మండల కేంద్రమైన సోమల నుండి నంజంపేటకు వెళ్లే మార్గమధ్యంలోని సరస్వతీపురం వద్ద రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం రోడ్ల మరమ్మతు సందర్భంగా చేసిన రోడ్డపనులు సక్రమంగా లేకపోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు మళ్ళీ రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనాలు అటు ఇటు వెళ్ళేటప్పుడు బురద నీరు పాదచారులపై పడుతున్నాయి. ఐదు పంచాయతీలకు సంబంధించిన ప్రజలు, వాహనాలు ఇదే మార్గం ద్వారా కార్యాలయాల పనిమీద సోమలకు రావాల్సి ఉంటుంది. ఆర్ అండ్ బి అధికారులు పరిస్థితిని పరిశీలించి వెంటనే గుంతలు పూడ్చి రాకపోకలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డుపై ఏర్పడిన గుంతలలో వర్షపు నీరు

గుప్తనిధుల కోసం తవ్వకాలు

- ఏడుగురిని అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి- పెద్దపంజాణి, పలమనేరు

పెద్దపంజాణి మండలం వీరప్పల్లిలో గుప్తనిధుల తవ్వకాల కేసులు ఏడుగురిని పెద్దపంజాణి పోలీసులు అరెస్టు చేసినట్లు ఆదివారం పలమనేరు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ డేగల ప్రభాకర్ తెలిపారు. డీఎస్పీ మాట్లాడుతూ వీరప్పల్లి పంచాయతీ కెలవతి గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రబెల్లి శ్రీనివాసులు, అతని తమ్ముడు శరవణతో కలిసి పుంగనూరుకు చెందిన పూజారి అంబిక స్వామి సూచనలతో వీరప్పల్లె సమీపంలో పూజలు నిర్వహించి తవ్వక స్థలాన్ని గుర్తించారు. ఈ తవ్వకాలపై వచ్చిన సమాచారం మేరకు పలమనేరు అర్బన్ ఇన్స్పెక్టర్ మురళీ మోహన్, రూరల్ ఇన్స్పెక్టర్ పరశురాముడు ఆదేశాలపై పలమనేరు అర్బన్ ఎస్ఐ లోకేష్, పంజాని పోలీస్ స్టేషన్ పీఎస్ఐ మారెప్ప నేతృత్వంలో దాడి చేసి, ఏడుగురిని అదుపులోకి తీసుకుని, జేసీబీ యంత్రం, కారు, నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈకేసులో వై.శ్రీనివాసులు, వై.సరవణ, బి.శ్రీనివాసులు, బి.ప్రకాశ్, సి.శ్రీనివాసరెడ్డి, కనిపాకం రమేష్, జె.సునీల్‌లను పోలీసులు అదుపులోకి తీసుకోగా శ్రీనివాసులు, వినోద్‌కుమార్, చిత్తూరు వెంకటేష్, సంతోష్ రెడ్డి (జెసిబి యజమాని) సంతోష్‌రెడ్డి (జేసీబీ యజమాని), చిత్తూరుకు చెందిన ఇద్దరు స్వామీజీలు తప్పించుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పలమనేరు డీఎస్పీ ప్రభాకర్

హైరోడ్డు వివాదం

- నష్టపరిహారం ఇవ్వాల్సిందే

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

హై రోడ్డు విస్తరణ కూటమి నేతల మధ్య వివాదాన్ని రేపుతోంది. రోడ్డు విస్తరణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ గతంలో టౌన్ ప్లానింగ్ అధికారిగా పనిచేసిన నాగేంద్రను తిరిగి చిత్తూరు టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ అధికారిగా తీసుకొచ్చారు. గత తెలుగుదేశం పాలనలో సంతపేట రోడ్డు విస్తరణలో నాటి టౌన్ ప్లానింగ్ అధికారి నాగేంద్ర కీలకంగా పనిచేశారు.

ప్రస్తుతం కట్టమంచి నుండి రెడ్డిగుంట వరకు 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా సిటీ అసిస్టెంట్ ప్లానర్ నాగేంద్ర నేతృత్వంలో జరుగుతున్నాయి. విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవనాలను జెసిబిల ద్వారా కూల్చివేస్తున్నారు. హై రోడ్డు విస్తరణను మొదట్లో అడ్డుకున్న భవన యజమానులు ఎమ్మెల్యేతో చర్చలు అనంతరం అంగీకరించినట్లు స్వయంగా ఎమ్మెల్యే, నగర కమిషనర్ ప్రకటించారు. టిడిఆర్ బాండ్లు తీసుకునేందుకు భవన యజమానులు అంగీకారం మేరకే విస్తరణ పనులు చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ



శనివారం స్థానిక సింధు హోటల్లో భవన యజమానులు సమావేశం నిర్వహించి రోడ్డు విస్తరణపై ఎమ్మెల్యే తీరుపై మండిపడ్డారు. నష్టపరిహారం చెల్లిస్తే తప్ప అడుగు భూమి కూడా ఇచ్చేది లేదంటూ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌పై మండి పడటంతో హై రోడ్డు విస్తరణ మరోమారు తెలుగుదేశం జనసేన పార్టీల మధ్య వివాదాలకు తెరతీసింది. గతంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులుగా పనిచేసిన దయారాం ప్రస్తుతం జనసేన పార్టీలో కీలక నేతగా వ్యవహరిస్తున్నారు. జనసేన అధినేత భవన యజమానుల సంఘం నాయకుడిగా రోడ్డు విస్తరణపై నష్టపరిహారం చెల్లించాల్సిందే అంటూ డిమాండ్ చేశారు. చిత్తూరు నగర జనాభా 3 లక్షలు ఉద్యోగాలు, వ్యాపారం, చదువుల కోసం చిత్తూరుకు వచ్చి స్థిరపడిన వారి సంఖ్య దాదాపు 50వేలు. పక్కన ఉన్నా జీడీ నెల్లూరు, పూతలపట్టు, పలమనేరు సరిహద్దు రాష్ట్రాల నుండి వచ్చే ప్రయాణికుల సాంఖ్య దాదాపు 1 లక్షకు పైనే.

చిత్తూరు నగరంలో దాదాపు 4.5 లక్షల నుండి 5 లక్షల మంది రోజువారీ అవసరాల నిమితం రోడ్డు ఎక్కుతారు. నగర రోడ్లు దశబ్దాలుగ 40 నుండి 50 అడుగులు మాత్రమే ఉన్నాయి, ఇప్పుడూ ఉన్న జనాభాకే సరిపోవడం లేదు. రోజుకు సగటుగా నగరంలో 5 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు విస్తరణలో భాగంగా 200 భవన యజమానుల ఆస్తికి నష్టం వస్తుంది. హై రోడ్డు విస్తరణలో భాగంగా విలువైన భూములు కోల్పోతున్న భవన యజమానులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. టిడిఆర్ బాండ్ల వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని భవన యజమానులు నిట్టూరుస్తున్నారు. హై రోడ్డు విస్తరణ తెలుగుదేశం జనసేన పార్టీల మధ్య అగ్గిరాజేస్తోంది.

గుమ్మడి జయరామిరెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

డాక్టరేట్ అందుకుంటున్న గుమ్మడి జయరామిరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఆధ్యాత్మికవేత్త, వేదాంత ఉపన్యాసకుడు, తెలుగు పండితుడు గుమ్మడి జయరామిరెడ్డికి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. జయరామరెడ్డి ఉపన్యాసాలు సమాజంలో శాంతి, సౌఖ్యాలు నింపడానికి దోహదం చేస్తున్నాయని.. వాటిలో అద్వైతం, తత్వం తద్వారా సమాజంలో సర్వమానవ సౌభ్రాతృత్వ నెలకొల్పడానికి తోడ్పడుతున్నాయని గ్రహించి జయరామరెడ్డికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఐరాల మండలం మిట్టూరు గ్రామానికి చెందిన జయరామిరెడ్డి నగరంలోని వివిధ విద్యాసంస్థల్లో తెలుగు పండితులుగా పనిచేశారు. బెంగుళూరు విశ్వవిద్యాలయం నుండి ఎంఏ తెలుగు పట్టభద్రులయ్యారు. వివిధ సాహితీ సంస్థలు ఆయనకు భాషా భూషణ, ఆధ్యాత్మిక ఉపన్యాస కేసరి మొదలైన బిరుదులిచ్చాయి. జయరామిరెడ్డి గౌరవ డాక్టరేట్ పొందడం పట్ల చైతన్య సాహితి సంస్థ అధ్యక్షులు రాగూరు నాగిరెడ్డి, హరివిల్లు అధ్యక్షులు హరి నాయుడు, శతావధాని ఆముదాల మురళి, స్నేహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

కళ్యాణ వెంకన్నకు
అభిషేక సింహాసనం బహూకరణ

ప్రజాశక్తి - చంద్రగిరి: శ్రీనివాస మంగాపురం, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి బెంగుళూరు వాస్తవ్యులు మదన్ మోహన్ రెడ్డి, యువజ్యోతి దంపతులు 9లక్షల రూపాయల విలువ చేసే అభిషేక సింహాసనాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి అభిషేకానికి ఉపయోగించే సింహాసనాన్ని అందజేయాలనే సంకల్పంతో, పెరటాసి మాసం చివరి శనివారం రాగి, బంగారు లేజర్ పూతతో తయారుచేసిన సింహాసనాన్ని ఆలయ ప్రత్యేక శ్రేణి అధికారిణి వరలక్ష్మికి అందజేశామన్నారు.సుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి బాలాజీ డివిజన్‌ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు కోరారు. ఆదివారం కచ్చపి ఆడిటోరియంలో బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. సదస్సుకు మేధావులు, వివిధ రాజకీయ పార్టీ నేతలు, వివిధ ప్రభుత్వ శాఖలో ఉద్యోగ సంఘాల నేతలు, ఎస్‌వియూ ప్రొఫెసర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కందారపు మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, బాలాజీ జిల్లా రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పల గిరిధర్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగలరాయలు, టిడిపి జిల్లా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, బిజెపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణలు మాట్లాడుతూ రైల్వే పరంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎంతో వెనకబడిందని, అప్పట్లో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న నేతలు ఉమ్మడి చిత్తూరు జిల్లాను విస్మరించారన్నారు. బాలాజీ జిల్లా రైల్వే డివిజన్ ఏర్పడితే వందలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందన్నారు. ఉపాధితో పాటు రైల్వే బడ్జెట్లో నిధులతో పాటు పలు ప్రాజెక్టులు మంజూరు చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుతం తిరుపతి గుంటకల్ డివిజన్లో ఉండడంతో రవాణా పరంగా ఆదాయం బాగానే వస్తోందని. తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేస్తే ఇటు ఉపాధితో పాటు అటు పరిశ్రమలు రావడంతో జనాభా సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. ప్రతి ఏడాది రైల్వే బడ్జెట్లో తిరుపతి చిత్తూరు జిల్లాకు కేంద్రం నిధులు, ప్రాజెక్టులు ఇవ్వడం లేదన్నారు. కేవలం నామ మాత్రంగా బడ్జెట్లో నిధులు కేటాయించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. బాలాజీ రైల్వే డివిజన్ ఉద్యమం ఇప్పటిది కాదని సుమారు 40 సంవత్సరాల నుంచి ఉద్యమం చేస్తూనే ఉన్నామన్నారు. తిరుపతి రైల్వే డివిజన్ లేకపోవడం వల్ల చాలామంది రైల్వే ఉద్యోగులు 350 కి.మీ దూరం ఉన్న గుంటకల్ వెళ్లి పనులు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉండడంతో బాలాజీ డివిజన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. తిరుపతి దక్షిణ మధ్య రైల్వే (ఎస్సిఆర్) జోన్లోని గుంతకల్ రైల్వే డివిజన్లో ఏ1 కేటగిరీ స్టేషన్. సంవత్సరానికి 250 కోట్ల ఆదాయంతో తిరుపతిలో రెండవ అత్యధిక ఆదాయాన్ని ఆర్జిస్తోందని తెలిపారు. గుంతకల్లుకు 320 కిలోమీటర్ల దూరంలో ఉంది, మరియు నూతనంగా ఏర్పాటు కాబోతున్న జోనల్ హెడ్‌క్వార్టర్స్ (విశాఖపట్నం కేంద్ర కార్యాలయం) తిరుపతికి 736 కిమీ దూరంలో ఉంది. తిరుపతి రైల్వే స్టేషన్ అటు ప్రపంచం నలు మూలాల నుండి భక్తులను ఇంకా పర్యాటకులను ఆకర్షిస్తూ ఆదాయ ఆర్జనలో ముందు ఉన్నప్పటికీ ప్రాంత అభివృద్ధికి దోహదపడడం లేదన్నారు. జోనల్, డివిజినల్ హెడ్‌క్వార్టర్స్‌కు దూరం వలన సరియైన తోడ్పాటు కొరవడుతుండడమే కాక, అన్య ప్రాంతాల అభివృద్ధితో పోటీలో వెనకబడుతోందన్నారు. బాలాజీ రైల్వే డివిజన్ ఆలోచన 1990లో ఉద్భవించింది. 2003లో 9 జోన్లను 16 జోన్లుగా మార్చారు. కానీ, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా, బాలాజీ డివిజన్ దారి మళ్లించబడి గుంటూరు డివిజన్ ఏర్పడింది. ఈ రోజు విజయవాడ డివిజన్ కేంద్రం నుండి గుంటూరు కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. బాలాజీ రైల్వే డివిజన్ కోసం మూడు తీర్మానాలను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. అందులో మొదటిది కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవుకు సోషల్ మీడియా ద్వారా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్తామన్నారు. తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. డివిజన్ ఏర్పాట్లు ఆలస్యం జరిగితే ఉద్యమాన్ని చేపడతామని తీర్మానంలో పొందుపరిచారు. పోస్టల్ యూనియన్ రాష్ట్ర నాయకులు శ్రీధర్ బాబు, టిడిపి పార్టీ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగభూషణం, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి అంజిబాబు, జనసేన పార్టీ నాయకులు కిరణ్ రాయల్, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

తెరపైకి మళ్లీ వినుత, రాయుడు ఉదంతం

- రాయుడు పాత వీడియో వైరల్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గం, జనసేన పార్టీ మాజీ ఇంచార్జి కోట వినుత, ఆమె మాజీ డ్రైవర్ రాయుడు ఉదంతం మరోసారి తెరపైకి వచ్చింది. జూలై 12వ తేదీన రాయుడు హత్యకు గురవగా, తమిళనాడు పోలీసులు వినుత, చంద్రబాబు, మరో ముగ్గురు వ్యక్తులను నిందితులుగా చేర్చి రిమాండ్‌కు తరలించిన సంగతి తెలిసిందే. వీరిలో వినుత బెయిల్ పై బయటకు వచ్చారు. ఇది ఇలా ఉండగా రాయుడు హత్యకు గురికాకముందు రికార్డు చేసిన వీడియో ఆదివారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. తనకు టిడిపి, జనసేనకు చెందిన కొందరు కీలక నేతలు డబ్బు ఆశ చూపి వినుత దంపతుల రహస్య సమాచారాన్ని ప్రజాప్రతినిధికి చేరవేయాల్సిందిగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు రాయుడు ఆ వీడియోలో పేర్కొనడం కనిపించింది. అందుకు తనకు మొదటిగా రూ. 2 లక్షలు, ఆ తర్వాత రూ.20 లక్షలు ముట్టాయని చెప్పడం కూడా ఆ వీడియోలో కనిపించింది. అదేవిధంగా తాము చెప్పిన పనిని పూర్తిచేస్తే మరో రూ.30 లక్షలు ఇస్తామని కూడా ఆఫర్ చేసినట్లుగా రాయుడు ఆ వీడియోలో పేర్కొనడం గమనార్హం. అదేవిధంగా ప్రస్తుతం ట్రస్టు బోర్డులో కీలక పదవి పొందిన ఓ జనసేన నేత పేరును కూడా పేర్కొనడం సంచలనంగా మారుతోంది. ట్రస్ట్ బోర్డు జీవో విడుదల కావడం, మరో కొద్ది రోజుల్లో ప్రమాణస్వీకారోత్సవం జరగనుండగా రాయుడు పాత వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం శ్రీకాళహస్తి రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ఈ వీడియోను రాయుడు తనకు తాను రికార్డ్ చేసి దాచాడా..! లేక ఎవరైనా రాయుడుతో అలా చెప్పించారా..!! అన్నది తెలియాల్సి ఉంది. రాయుడు పాత వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఆ వీడియోలో రాయుడు బహిర్గతం చేసిన నేతల పేర్లపై ఇప్పటివరకు ఎలాంటి ఖండన కానీ స్పందన కానీ రాలేదు.

హెల్మెట్ ధరిస్తే ప్రాణరక్షణ
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- ఎస్ఐ వెంకటసుబ్బయ్య

ప్రజాశక్తి -వెదురుకుప్పం: హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని ఎస్ఐ వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పచ్చికాపల్లం పంచాయతీ బొమ్మన్ దొడ్ల గ్రామం వద్ద చోటుచేసుకున్న ద్విచక్ర వాహన ప్రమా దంలో ఇద్దరు చనిపోయారని దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించక పోవడమే అన్నారు. ద్విచక్ర వాహనాలు, హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకుని ప్రయాణించినప్పుడే కొంతవరకు సురక్షితంగా వుంటుందని తెలిపారు. జరుగుతున్న ప్రమాదాలను చూసైనా ప్రయాణికులు మారాలని ఎస్ఐ సూచించారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతే కుటుంబంలో అందరి బాధ వర్ణనాతీతమని దీన్ని గుర్తించి హెల్మెట్ ధరించడంతో పాటూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

పన్నులు చెల్లించండి..

ప్రజాశక్తి -సోమల: సోమల పంచాయతీ పరిధిలోని ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్ను , ఇతర పంచాయతీ పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆటోలో మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ 2025- 26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి, ఆస్తి పన్ను బకాయి ఉన్నవారు వెంటనే పన్నులు చెల్లించి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించాలని ప్రజలను కోరుతున్నట్లు తెలిపారు.

కుప్పం షాదీఖానా ఛైర్మన్ సర్దార్ బాషను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

కుప్పం షాదీఖానా ఛైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం షాదీ ఖానా ఛైర్మన్‌గా సీనియర్ టిడిపి నేత సర్దార్ బాష నియమితులయ్యారు. ఏడుగురితో కుప్పం షాదీ ఖానాకు నూతన కమిటీని నియమిస్తూ కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కుప్పం షాదీ ఖానా కన్వీనర్‌గా జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి, సభ్యులుగా అబ్దుల్ గఫార్, ఫరూక్, మహర్ధర్, షానాజ్, ఏపీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్‌ను నియమించారు. షాదీ ఖానా ఛైర్మన్‌గా నియమితులైన సర్దార్ బాషను ఆ పార్టీ కార్యాలయంలో టిడిపి నేతలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పు, టిఎన్ఎస్ ఎఫ్ నేత మునెప్ప, మైనార్టీ నేతలు అన్సర్, మునఫ్, ఉదయ్ కుమార్, కొత్తపేట నేతలు పాల్గొన్నారు.

తులసి నాథం నాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

తులసినాథం నాయుడుకు సత్కారం

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం):

తిరుపతికి చెందిన విశ్వశ్రీ సాహితీ సమాఖ్య వార్షికోత్సవం సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమి తి అధ్యక్షులు పి తులసినాథం నాయుడును ఘనంగా సత్కరిం చారు. తిరుపతి రాస్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి నంది వెలుగు ముత్తేశ్వర రావు, ఆచార్య గార్లపాటి దామోదర్ నాయుడు, శతావధాని ఆముదాల మురళి, డాక్టర్ మౌని తులసినాథం నాయుడు సేవలను గుర్తింపుగా ఆదివారం ఘనంగా సత్కరించారు.

మండల జనసేన అధ్యక్షులు రాజీనామా

ప్రజాశక్తి -బంగారుపాలెం:

మండల జనసేన అధ్యక్షుడు కోడి చంద్రయ్య మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు ఆయన ఒక లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజారాజ్యంలో, జనసేన మండల అధ్యక్షులుగా కొనసాగుతున్నామని జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్ మండలంలో జోక్యం కల్పించుకున మండల అధ్యక్షులు తెలియకనే గ్రామాల్లో వ్యతిరేకత చూపుతున్నారని పార్టీకి సేవ చేసేవారు కాక పార్టీ వ్యతిరేకులకు పదవులు ఇచ్చిన సంగతి తమకు తెలపడం లేదని రాజీనామాను ఆమోదం తెలపాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు పంపినట్లు జిల్లా అధ్యక్షులు మండలంలో అన్ని కార్యక్రమాలను మండల అధ్యక్షులు తెలపకపోవడం చాలా బాధకరమని, దీన్ని సహించలేక రాష్ట్ర అధ్యక్షుడు ఇస్తారని తెలిపారు.

దాదిం వారిపల్లిలో శ్రీకృష్ణ దేవస్థానం ప్రారంభం

ప్రజాశక్తి -సోమల:

సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ దాదిం వారి పల్లి లో గ్రామస్తులు పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన శ్రీకృష్ణ దేవస్థానాన్ని స్వామివారి మూల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కలశ స్థాపన హోమాలు పూజలు నిర్వహించి రాధా రుక్మిణి శ్రీకృష్ణుడి విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతిరోజూ భక్తులకు అన్నదానం చేశారు.

16న జాబ్ మేళా

ప్రజాశక్తి -విజయపురం (నగరి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడప్, ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్ సంయుక్తంగా ఈ నెల 16వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు వేణుగోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 10 బహుళ జాతీయ సంస్థలు పాల్గొంటాయని, ఎస్ఎస్సీ, ఇంటర్, డిప్లమా, డిగ్రీ, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, బీఫార్మసీ విద్యార్హత కలిగి, 18 నుంచి 35 సంవత్సరాల వయస్సున్న వారు అర్హులన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు రసూల్‌ను 6300954441, లోకేష్‌ను 9963561755 ఫోను నెంబర్లను సంప్రదించాలన్నారు.

అప్రమత్తత అవసరం: సీఐ

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : బంగారం విలువ రోజు రోజుకూ పెరుగుతుండటంతో వాటిని కాపా డుకునే విషయంలో ప్రజలకు అప్రమత్తత అవసరమని సీఐ విక్రమ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ప్రజల అజాగ్రత్తను అను కూలంగా మార్చుకొని మూసి ఉంచిన ఇళ్లను గుర్తించి అర్ధరాత్రి చొరబడి విలువలైన అభరణాలు, నగదు తీసుకువెళ్లిన సంఘటనలు చోటు చేసు కుంటున్నాయని వారిని త్వరలో పట్టుకుంటామన్నారు. ప్రజలు విలువైన ఆభరణాలు జాగ్రత్తగా లాకర్లలో ఉంచా లన్నారు. ఇల్లు లాక్ చేసుకొని వెళ్లాల్సివస్తే పోలీస్ స్టేషన్‌కు గానీ, ఎస్ఐ నెంబరు 9440796724కు గానీ చెప్పి వెళితే రాత్రిపూట గస్తీ తిరిగే సమయాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేవారు రోడ్డవైపు చూపేలా సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

అరుణానగర్ కాలనీలో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- ఐరాల: ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగం వాండ్లపల్లి సచివాలయంలో అరుణానగర్ కాలనీలో నీటి నిల్వల కారణంగా ప్రజలకు జ్వరాలు వస్తున్నాయని సమాచారం అందడంతో వైద్యాధికారి డాక్టర్ రెడ్డప్ప వైద్యబృందాన్ని ఆదివారం అరుణానగర్ కాలనీకి పంపి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో నాగం వాండ్లపల్లి సచివాలయం పరిధిలో హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించి మెడికల్ క్యాంపు ద్వారా అవసరమైన మందులు సరఫరా చేశారు. అక్కడ ప్రజలకు జలుబు, దగ్గు వంటి సమస్యలు వున్నాయని గుర్తించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సబ్ యూనిట్ ఆఫీసర్ భాను ప్రకాష్, విచ్చేసి హౌస్ టు హౌస్ సర్వేలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ భాను ప్రకాష్, మెయిల్ హెల్త్ అసిస్టెంట్ మునిరత్నం, ఎంఎల్ హెచ్‌పి కె అరుణ, ఏఎన్ఎం భువనేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న కమిషనర్ శ్రీనివాసరావు

మాంసం దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మున్సిపాల్టీ పరిధిలోని మాంసం దుకాణాల్లో కమిషనర్ శ్రీనివాసరావు ఆదివారం తనిఖీలు నిర్వ హించారు. వన్ టైం యూసేజ్ ప్లాస్టిక్ కవర్లు ఎవరూ వాడకూడదని ఎవరైనా వాడితే జరిమానాతో పాటు దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని కమిషనర్ హెచ్చ రించారు. పర్యావరణ రహిత కవర్లు వాడాలని దుకాణ దారులకు సూచించారు. మాంసం విక్రయాలపై కమిషనర్ ఆరా తీశారు.

అలరించిన దుర్యోధన వధ ఘట్టం

ప్రజాశక్తి-తవణంపల్లి: తవణంపల్లి మండల కేంద్రం 120 మహాభారత యజ్ఞ మహోత్సవం ఆఖరి ఘట్టం దుర్యోధన వధ హరికథ కాలక్షేపం, గాన కోకిల నాట్య మయూరి ఏ శారద వాయిద్యం, ఏ సుదర్శనం హార్మోనియం, ఎం కె సోమశేఖర్ తబలా వాయిద్యం ఆలయ ధర్మకర్త గుడిసె మునస్వామి శెట్టి గ్రామస్తుల ఆధ్వర్యంలో మహాభారత హరికథ కాలక్షేపం దుర్యోధన వధ నిర్వహించారు. దుర్యోధన, భీముడు యుద్ధంలో దుర్యోధన వధ నిర్వహించారు. శ్రీ వరసిద్ధి వినాయక నాటక మండలి ఆధ్వర్యంలో మేనేజర్ టి రంగం ఆనందం, ఏమనిడి అరవింద్ సాయి, వినీత్ ద్వారా నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుడిసె మునస్వామి శెట్టి సదాశివశెట్టి, మోహన్ , వేలు శెట్టి, మాజీ ధర్మకర్త గణేష్ శెట్టి పెద్దలు, యువజన సంఘ సభ్యులు, తవణంపల్లి పరిసరాల గ్రామస్తులు పాల్గొన్నారు.

గూగుల్ టెక్ ఏపీ రాక శుభ పరిణామం
మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు

ప్రజాశక్తి- రామకుప్పం: గూగుల్ టెక్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంకు రావడం శుభ పరిణామం అని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే విధంగా సీఎం చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకొస్తు న్నారన్నారు. 16 నెలల్లోనే రాష్ట్రానికి 11.20 లక్షల కోట్లు పెట్టబడులను ఆకర్షించడంతో 9.5 లక్షల ఉద్యోగాలు లభించా యన్నారు. గూగుల్ సంస్థ రావడంతో యువతకు మార్గ దర్శకాలతో, ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందు తాయన్నారు. నాడు ఐటి రంగానికి హైదరాబాద్ మార్గదర్శి గా నిలిపి.. నేడు డిజిటల్ టెక్ రంగానికి మార్గదర్శకంగా ఏపీని మరోసారి ప్రపంచానికి చంద్రబాబు నిలప నున్నారన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి- కార్వేటినగరం : వారంతా ఒకే కళాశాలలో చదువుకున్నారు. చదువు పూర్తికాగానే ఎవరికి వారు ఉపాధ్యాయులుగా వెళ్లిపోయారు. ఎవరు ఎక్కడ స్థిర పడ్డారో ఎవరికీ తెలియదు.. ఎక్కడో ఒకరు అప్పుడప్పుడూ కలుసుకుని మాట్లాడుకునే వారు. ఇతర మిత్రుల గురించి ఒకరికొకరు చెప్పేవారు తప్ప పెద్దగా పరిచయాలు లేని వారుగా మారి పోయారు. ఇంతలో ఒక ఫోన్ కాల్ వారి టిటిసి కళాశాల జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చింది. చదువుకున్న డైట్ కళాశాలలో అప్పటి స్నేహితులుగా కలిసి ఉన్న వాళ్లు 35 ఏళ్ల తర్వాత మళ్లీ డైట్‌లో విద్యార్థులుగా మారి పోయారు. 1990 విద్యా సంవత్సరంలో డైట్‌లో చేరిన విద్యార్థులు ఆదివారం డైట్ కళాశాలలో అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

గురువులకు సన్మానం

అప్పటి డైట్ కళాశాలలో పని చేసిన అధ్యాపకులు చంద్రయ్య, చిట్టిబాబు, రంగారెడ్డి, సుందరయ్య, యోగా నంద నాయుడు కుమార్, డైట్ వైస్ ప్రిన్సిపాల్ దామోదరానికి ఘనంగా శాలువాలు కప్పి జ్ఞాపికను అందించారు. అనంతరం మరణించిన గురువులు, అకాల మృతి చెందిన మిత్రులను తలుచుకొని మౌనం పాటిం చారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహకులు బి చెంగల్ రాజు, రాబర్ట్ నరేంద్ర, భారతి, లావణ్య, నీలకంఠ, మురళి పాల్గొన్నారు.

ఆటల పాటలతో సందడి

గురువులతో 1990 వ బ్యాచ్ ఉపాధ్యాయ బృందం

రైతులకు సమాచార హక్కు చట్టంపై శిక్షణ

ప్రజాశక్తి - విజయపురం (నగరి) : మండలంలోని ఎం కొత్తూరు రైతు సేవా కేంద్రంలో రైతులకు సమాచార హక్కు చట్టంపై ఆదివారం శిక్షణ ఇచ్చారు. ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు శిక్షణ అందించారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందవచ్చన్నారు. ప్రభుత్వ నిధులు పొందే ప్రైవేట్ సంస్థలు కూడా ఈ చట్టానికి వర్తిస్తుందన్నారు. అవసరమైన సమాచారం గురించి ఆ దరఖాస్తుతో పాటు రూ.10 ఫీజు పోస్టల్ ఆర్డర్‌గానీ, డిమాండ్ డ్రాఫ్ట్ గానీ ఆన్‌లైన్‌లో గానీ చెల్లించాలన్నారు. ప్రభుత్వం 30 రోజుల్లో సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అత్యవసర కేసుల్లో 48 గంటల్లో సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. సమాధానం రాకుంటే స్టేట్ ఇన్ఫర్ మేషన్ కమిషన్, సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌ను సంప్రదించ వచ్చు న్నారు. ఈ సందర్భంగా రైతుసేవా కేంద్ర పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంయు నాంచా రమ్మ, మాస్టర్ ట్రైనర్ చంద్ర శేఖర్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు, అధికారులు

కృష్ణవేణి జయకుమార్‌కు మహిళాశక్తి అవార్డు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: ఇండియన్ కల్చరల్ ఫెస్టివల్‌లో భాగంగా తిరుపతి వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతి మహతి ఆడిటోరియంలో ఇటీవల నిర్వహించిన అవార్డుల ప్రదానోత్స వంలో బైరెడ్డిపల్లి మండల మాజీ ఎంపీపీ ఐరాల కృష్ణవేణి జయకుమార్ మహిళా శక్తి అవార్డును అందు కున్నారు. రాజకీయ, విద్యా, మహిళా శక్తీకరణ, సేవా రంగాల్లో ఆమె అందించిన సేవలను గుర్తిస్తూ ఫౌండేషన్ ప్రతినిధులు ఆమెకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, విద్యావేత్తలు, సేవా సంస్థల ప్రతినిధులు హాజరై ఆమెను అభినందించారు. గతంలోనూ సామాజిక సేవలకు ఆమెకు గౌరవ డాక్టరేట్ లభించింది.



మహిళాశక్తి అవార్డు అందుకుంటున్న మాజీ ఎంపిపి ఐరాల కృష్ణవేణి

ఆమె సేవా మార్గం గ్రామీణ అభివృద్ధికి మార్గ దర్శకంగా నిలుస్తోందని, మహిళా సాధికారత, విద్యా ప్రోత్సా హం, ఆరోగ్య, సంక్షేమ రంగాల్లో ఆమె కృషి ప్రశంస నీయమని పలువురు పేర్కొ న్నారు. ఈ అవార్డుతో ఆమెకు మరో గౌరవం జతకాగా, బైరెడ్డిపల్లి మండల ప్రజలు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆమెకు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపులో ఆమె మాట్లాడుతూ 'ఈ గౌరవం నాకు బాధ్యత' పెంచిందన్నారు. నా సేవా పయనంలో ఇది మరింత ప్రోత్సాహకం అని పేర్కొన్నారు.

ఘనంగా కృపాలక్ష్మి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కృపా లక్ష్మీ పుట్టిన రోజు వేడుకలు గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి భారీ కేకును కట్ చేశారు. కృపా లక్ష్మీని మండల నాయకులు శాలువలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రీన్ బ్యూటిషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, అంబోదరపల్లి బాబురెడ్డి, వైసిపి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేలు మొదలి, వైసిపి నాయకులు ఢిల్లీ కుమార్, మోసెస్, గోవర్ధన్ రెడ్డి, రూప కుమార్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, గోవిందయ్య, పుష్పరాజ్, శేఖర్, కేశవరెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం : గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ కృపా లక్ష్మి జన్మదిన వేడుకలను ఎస్ఆర్ పురం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి మిట్టలో పండగ వాతావరణంలో అట్టహాసంగా జరుపుకున్నారు. టపాసులు పేలుస్తూ , జెసిబిలతో పూలు చెల్లుకుంటూ కొత్తపల్లి వైఎస్ఆర్ విగ్రహం వద్దకు చేరుకుని రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. అనంతరం క్రేన్ సహాయంతో కృపాలక్ష్మికి గజమాలవేసి కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురువారెడ్డి కుప్పయ్య మణి జనార్ధన్, శేషాద్రి, గోవిందరెడ్డి, కిరణ్, భువనేష్, భరత్ , యేసు, రత్నం, ధరణి, అరుణ్, సుజిత్, సామ్సంగ్, మాధవ సాయి, కొత్తపల్లి యువత ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసి బస్‌కు ఆయుధపూజ

ప్రజాశక్తి -బంగారు పాళ్యం: మండలంలోని తుంబ పాళ్యం గ్రామీణ ప్రాంతానికి రోజూ ప్రయాణించే ప్రయాణికులు పెరిటాసి నెలను పురస్కరించుకుని బస్సును సుందరంగా అలంకరించి ఆయుధ పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతిరోజూ మారుమల గ్రామీణ ప్రాంతం నుండి మండల కేంద్రానికి ప్రజలు దీని ద్వారా ప్రయాణం చేపడుతున్నారని దీనికి గుర్తుగా ప్రతి సంవత్సరం నాలుగవ శనివారం రోజు బస్సును వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి పూజా కార్యక్రమాలు చేపట్టి వారి బస్సు పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తుంబపాలెం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ప్రమాదంలో మృతి చెందిన జస్వర్‌సింగ్

గాయపడ్డ రమేష్

టెంపో, ద్విచక్రవాహనం ఢీ
ఒకరు మృతి, మరొకరికి గాయాలు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: టెంపో, ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. పంజాబ్, రాజస్థాన్‌కు చెందిన కొందరు జాతీయ రహదారి పనులు చేస్తున్నారు. పంజాబ్‌కు చెందిన జస్వర్ సింగ్ (49), రాజస్థాన్‌కు చెందిన సురేష్ సొంత పనులపై ద్విచక్రవాహనంపై సమీపంలో టీ తాగేందుకు బయలు దేరారు. కుప్పం జాతీయ రహదారిపై వెళుతుండగా దేవరదొడ్డి గ్రామం బస్టాండు వద్ద వారి వాహనాన్ని టెంపో ఢీకొంది. ఈ ప్రమాదంలో జస్వర్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సురేష్ కాలు ఫ్యాక్చర్ అయ్యింది. వారిని గమనించిన స్థానికులు 108 సాయంతో సమీప ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స తర్వాత కుప్పం పిఇఎస్‌కు మెరుగైన చికిత్స కోసం తరలించారు. స్థానిక ఎస్ఐ మహమ్మద్ యూసుఫ్ సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. జస్వర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడిపై పోక్సో కేసు

ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపాల్టీ ఘంటా ఊరుకి చెందిన ఓ బాలికపై పంజానిసత్రంకు చెందిన షారుఖ్ అనే బాలుడు అఘాయిత్యానికి పాల్పడడంతో పోక్సో కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని పలమనేరు పోలీసు అర్బన్ ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్ ఆదివారం పేర్కొన్నారు. ఘంటావూరుకు చెందిన శ్యామలాదేవి తన 16 సంవత్సరాల కూతురు అదృశ్యమైందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు విచారణ చేపట్టగా ఆ బాలికపై పంజానిసత్రంకు చెందిన షారుఖ్ అనే అబ్బాయి అత్యాచారానికి పాల్పడినట్లు సమాచారం. ఈ మేరకు షారుఖ్‌ను నాగ మంగళం ఫ్లైఓవర్ వద్ద సుమారు నాలుగు గంటల ప్రాంతంలో అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్లు పలమనేరు పోలీసు అర్బన్ ఎస్ఐ మురళీమోహన్ తెలిపారు.

ఇరిగేషన్ అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఇరిగేషన్ శాఖా అధికారులతో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి నిర్వహించిన సమీక్షలో వర్షాల ధాటికి చెరువు కట్టల సామర్థ్యంపై ఆరా తీశారు. మున్సిపల్ పరిధిలోని నీళ్ళకుంట పాఠశాల ఆవరణలో చేరిన నీటిని వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్ళించి చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యవసరంగా చేపట్టాల్సిన చెరువు పనులపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ డిఈ చొక్ల నాయక్, ఏఈ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉచిత రక్త పరీక్షా శిబిరం

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆదివారం వైద్య సిబ్బంది ఉచిత రక్త పరీక్షల శిబిరం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారికి దాదాపు 40 ఎనిమిది రకాల రక్తపరీక్షలు రక్తం శాంపిల్ తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మధుమేహం పరీక్షలు, లివర్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్ కొలెస్ట్రాల్ సిబిసి, పూర్తి రక్త పరీక్షలు చేసి ఫలితాలు ఇస్తామన్నారు. దీన్ని ఎలక్ట్రానిక్ మెడికల్ హెల్త్ ప్రొఫైల్‌గా తయారు చేసి ప్రజలకు హెల్త్ ప్రొఫైల్‌ని ఆన్‌లైన్‌లో తెలుపుతామన్నారు. తద్వారా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే ముందు పసిగట్టి తగు చికిత్సలు, సూచనలు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు ప్రజలు పొద్దునే ఈ పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. దాదాపు 65 మందికి రక్త పరీక్షలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కుప్పం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు పివి సితాపతి,మాజీ ఎంపిటిసి అల్లిశ్రీను, సీనియర్ నేత గోకుల్ కుమార్ , ఆర్యవైశ్య సంఘం ముఖ్య నేతలు బద్రి, ఎస్.కె రవి, మురళి, అప్పల, బూత్ కమిటీ కన్వీనర్లు చాంద్ బాషా, నిసార్, వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

హంద్రీ -నీవా జలాలకు అన్నదాతల పూజలు

హంద్రీ - నీవా జలాలకు జలహారతి తీస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మండల పరిధిలోని కృష్ణ దాసనపల్లి పంచాయతీ పరిధి లోని పది చెరువులు హంద్రీ-నీవా జలాలతో కల కళ లాడుతుండడంతో మండ ల అధ్యక్షుడు రాజగోపాల్ ఆధ్వర్యం లో స్థానిక టిడిపి నేతలు రైతులు కృష్ణా జలా లకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణ జలాలను సీఎం చంద్రబాబు నాయుడు కృషితో కుప్పంకు తీసుకువచ్చారని మాజీ ఎంపీపీ సాంబశివం పేర్కొన్నారు. కృష్ణా జలాలతో కుప్పం ప్రాంతం సస్యశ్యామలం కాగా ఇటీవల వరుణుడు సైతం కరుణించడంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణా జలాలకు జల హారతి ఇచ్చి, సీఎం చంద్రబాబు చిత్రపటానికి రైతులు టిడిపి నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ శరవణ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు శ్రీనివాసులు, హైదరపల్లి, వేడి, యూనిటీ ఇన్‌చార్జ్ సుబ్రహ్మణ్యం, మాజీ క్లస్టర్ ఇన్‌చార్జ్ మహేంద్ర, మాజీ